# చిత్రమైన చందమామ కథలు



# చిత్రమైన
# చందమామ కథలు

రచయిత

**శైలి**

వెల : రూ.50-00

# ఇదండీ కథల వరుస...!


| | | |
|---|---|---|
| 1. | లకుమాదేవి | 05 |
| 2. | పనికిరాని మనిషి | 10 |
| 3. | వజ్రదత్తుడు | 12 |
| 4. | దుర్వాసుడు - అంబరీషుడు | 16 |
| 5. | శాపఫలం | 18 |
| 6. | ఘరానా దొంగ | 20 |
| 7. | రక్తదానం | 23 |
| 8. | అసలు నేరస్థుడు | 26 |
| 9. | సంక్రాంతి అల్లుడు | 30 |
| 10. | నిర్లక్ష్యానికి మూలం | 34 |
| 11. | శ్రీకృష్ణుడు - శకుని | 36 |
| 12. | చెవిలో ఒక మాట | 38 |
| 13. | కాలంకాని కాలంలో | 41 |
| 14. | గృహప్రవేశం | 43 |
| 15. | మిత్రమా ! క్షేమమా ! | 46 |
| 16. | నెరవేరని ప్రతిజ్ఞ | 49 |
| 17. | పరివర్తన | 52 |
| 18. | శునకజన్మ | 56 |
| 19. | అధర్మ దేవత | 58 |
| 20. | శివుడి కోరిక | 60 |
| 21. | గుడ్డి బిక్షగాడు | 62 |
| 22. | అసలైన ప్రేమ | 66 |
| 23. | రాముడు - నీల వర్ణుడు | 68 |
| 24. | సీతాపతి తెలివి | 71 |
| 25. | శ్రీవారి హృదయంలో | 73 |
| 26. | విమర్శ | 76 |
| 27. | దొంగకు మర్యాద | 78 |
| 28. | ఆవు ఆత్మాహుతి | 82 |
| 29. | హనుమంతుని కనువిప్పు | 86 |
| 30. | వైశాలి కోరిక | 90 |
| 31. | భక్తిలోని శక్తి | 92 |
| 32. | ఓర్వలేని వాడు | 94 |

# లకుమాదేవి

వైకుంఠ వాసులైన లక్ష్మీనారాయణులు గరుడవాహనంపై ప్రయాణిస్తూ మర్త్యలోక యాత్రకు బయలుదేరారు ఈ లోకంలో చూడవలసిన రమణీయమైన ప్రదేశాలను తిలకించి తిరిగి వైకుంఠానికి తిరిగి వస్తుండగా, అదే సమయంలో రత్నపురి మహారాజు శివదత్తుని పట్టుపురాణి లకుమాదేవి  తలారా స్నానంచేసి, ఏడంతస్థుల భవనం పైభాగాన నిలబడి, అందమైన తన కురులను ఆరబోసుకుంటూంది గరుడవాహనంపై ఉన్న శ్రీహరి లకుమాదేవిని చూశాడు. లకుమాదేవి అపురూప సౌందర్యానికి శ్రీహరి మనస్సు చలించింది "అహా! ఏమి అందం ఆమెది!" అని అనుకున్నాడు– మనసులో.. ప్రక్కనే ఉన్న లక్ష్మీదేవి శ్రీహరి మనోభావాన్ని గ్రహించి, "స్వామీ! పరస్త్రీమీద అలా వ్యామోహం పెంచుకోవడం మహాపాపం!" అంది.

"దేవీ! ఆమె అందం నన్ను చలింప చేసింది, ఆమెను చేపట్టిన రత్నపురి రాజు శివదత్తుడు నిజంగా ఎంతో అదృష్టవంతుడు!" అనుకున్నాడు శ్రీహరి లోలోన బాధపడ్తూ.

ఆ బాధతోనే శ్రీహరి వైకుంఠం చేరుకున్నాడు. రేయింబవళ్లు లకుమాదేవియే శ్రీహరి కళ్ల ముందు మెదలుతూంది. ఆమె తలపుతో శ్రీహరి అన్నపానీయాలు విడిచిపెట్టి శేషపాన్పు వదిలి ఎక్కడికి వెళ్ళడం లేదు. శ్రీహరి పరిస్థితి లక్ష్మీదేవికి ఓ జటిల సమస్యగా తయారయింది.

ఓ రోజున నారదుడు మహతి మీటుకుంటూ వైకుంఠానికి వచ్చాడు. శేషపాన్పుపై విచారంగా శయనించి ఉన్న శ్రీహరిని చూశాడు, విచార వదనంతో ఉన్న లక్ష్మీదేవిని కూడా చూశాడు. ఏదో విశేషం జరిగి ఉంటుందని అనుకున్నాడు. లక్ష్మీదేవిని ప్రక్కకు పిలిచి, సంగతమేమిటని ప్రశ్నించాడు.

అప్పుడు లక్ష్మీదేవి లకుమాదేవి సంగతి వివరించి, “నారదా! ఆయన అలా బాధపడ్తుండటం నేను సహించలేకున్నాను. నా పారబ్ధం కాకపోతే, ఆ లకుమాదేవి ఆయన దృష్టిలో పడాలా?” అంది విచారంగా.

‘ఓహో ! స్వామివారి బాధకు కారణం ఇదన్నమాట? చూడమ్మా! అనవసరంగా నీవేమీ చింతించకు, ఈ సంఘటన ఓ విధంగా దేవతలమేలుకే జరిగింది!” అన్నాడు బ్రహ్మపుత్రుడు.

“నాకు ఏర్పడిన ఈ సంఘటన వల్ల దేవతలకు కల్గేమేలు ఏమిటి నారదా?” అనడిగింది లక్ష్మీదేవి.

“తల్లీ! వృత్రాసురుడనే దానవుడు శివుని గురించి ఘోరంగా తపస్సు చేశాడు. కొన్ని వేల సంవత్సరాలకు శివుడు వృత్రాసురుని తపస్సుకు మెచ్చి, అతని ముందు ప్రత్యక్షమై “భక్తా! ఇక నీ తపస్సు చాలించు, నీ తపస్సుకు మెచ్చాను, నీకే వరంకావాలో కోరుకో!” అన్నాడు.

అంతట వృత్రాసురుడు శివుణ్ని స్తోత్రం చేసి, “ఈశ్వరా!పార్వతి వల్లభా! నీలకంఠా! శంకరా! నీ దివ్యదర్శనం వల్ల నా జన్మ తరించింది. నాకు చావులేకుండా వరం ఇవ్వు!” అనడిగాడు.

“వృత్రాసురా! మరణం ప్రతి జీవికి సహజమే కదా! ఆ వరం నీవు కోరడం బాగాలేదు! ఇంకేదైనా వేరే వరం కోరుకో!” అన్నాడు పినాకపాణి. వృత్రాసురుడు కొంతసేపు దీర్ఘంగా ఆలోచించి, “స్వామి! నియమనిష్ఠలు కల్గిన మహాభక్తురాలి ద్వారా శ్రీ మహావిష్ణువుకు జన్మించిన పుత్రుని వల్ల నాకు చావు కల్గేవరం అనుగ్రహించు!” అనడిగాడు.

“తథాస్తు!” అని దీవించి అదృశ్యమయ్యాడు శివుడు. వృత్రాసురుడు బాగా యోచించే వరం కోరాడు. నియమనిష్ఠలు కల్గిన భక్తురాలిని వంచించడం, ఆమె వల్ల సంతానం పొందడం అసంభవమని తలచాడు అసురుడు. శ్రీహరి వల్ల ఆ పని జరగదని వృత్రాసురుని నమ్మకం. లకుమాదేవి మహాశివభక్తురాలు. ఆమె పొందు లభించడం శ్రీహరికి అసాధ్యం, అయితే వృత్రాసురుని మరణానికి శ్రీహరి ఆమె పొందుతో సంతానం కలగడం అవసరం!” అని వివరించాడు నారదుడు.

“ఇది జరిగేపనేనా నారదా?” అనడిగింది లక్ష్మీదేవి.

"ఉపాయం ఉంటే ఎటువంటి అపాయన్నైనా గెలవవచ్చు. నాకీ ఆలోచన తట్టింది!" అంటూ నారదుడు తన ఆలోచనను లక్ష్మీదేవికి వివరించాడు రహస్యంగా.

"నీ ఆలోచన బాగానే ఉంది. నారదా! ఇక నీవు రంగంలోకి దిగవచ్చు!" అంది లక్ష్మీదేవి సంతోషంగా.

"ముందు స్వామివారి దర్శనం చేసుకుని, ఆ తరువాత కార్యరంగంలోకి దిగుతాను!" అని చెప్పి, నారదుడు శ్రీహరి దగ్గరికెళ్ళి ఆయనను నిద్రనుండి లేపి, "స్వామీ! మీ బాధకు గల కారణం లక్ష్మీదేవి నాకు వివరించింది. లకుమాదేవిని నేను తీసుకొచ్చి మీకు అప్పగిస్తాను. అయితే, మీరు లకుమాదేవితో వేరే భవనంలో కాపురం పెట్టాలి. వారానికొకసారి మీరు లక్ష్మీదేవి దగ్గరికెళ్ళి ఆమెను సంతోషపర్చాలి. లక్ష్మీదేవితో నేను ఆలోచించే చెప్తున్నాను!" అన్నాడు కలహభోజుడు.

"సరే నారదా! నీ ఇష్టప్రకారమే కానీయ్!" అన్నాడు శ్రీహరి.

అప్పటికప్పుడే, నారదుడు రత్నపురి రాజ్యానికి చేరి, లకుమాదేవిని దర్శించాడు. "తల్లీ! నీ వల్ల ఇప్పుడొక కార్యం జరగాలి. ఆ కార్యానికి నీ సహాయం కోరివచ్చాను!" అంటూ నారదుడు తనకు కావలసిన సహాయాన్ని లకుమాదేవికి వివరించాడు.

"స్వామీ! ఓ మంచి కార్యానికి నా సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది. మీ కోరికను నేను నెరవేరుస్తాను!" అని ప్రమాణం చేసింది లకుమాదేవి.

"సంతోషం తల్లీ!" అన్నాడు నారదుడు.

ఇక్కడ శ్రీహరి తన భవనంలో కూర్చొని, లకుమాదేవి కోసం ఎదురుచూస్తున్నాడు.

ఇంతలో బ్రహ్మమానస పుత్రుడు లకుమాదేవిని వెంటబెట్టుకుని శ్రీహరి దగ్గరికొచ్చి, లకుమాదేవిని శ్రీహరికి అప్పగించి, "స్వామీ! నేను తలచిన కార్యం నెరవేరింది. మరి నేనిక వెళ్ళొస్తాను!" అని చెప్పి శ్రీహరి దగ్గర సెలవు తీసుకుని మహతి మీటుకుంటూ వెళ్ళిపోయాడు. శ్రీహరి లకుమాదేవితో రేయింబవళ్లు కాలం గడుపుతున్నాడు! కొంతకాలానికి లకుమాదేవి గర్భం ధరించింది హస్తానక్షత్రయుక్త మిథున శుభలగ్నమందు లకుమాదేవి పండంటి మగపిల్లాడ్ని కన్నది. ఆ బిడ్డకు శ్రీహరి 'జయతేజుడు' అని నామకరణం చేసి, అల్లారు ముద్దుగా పెంచసాగాడు.

జయతేజడు యుక్తవయస్కుడయ్యాడు.

వృత్రాసురుని ఆగడాలు రోజు రోజుకీ మితిమీపోతున్నాయి

నారదుడు దేవతలకు ధైర్యం చెప్పి తిన్నగా వృత్రాసురుని దగ్గరికెళ్లి "వృత్రాసురా! జయతేజుడనే యువకుడు నిన్ను చంపడానికి దేవతలందర్నీ సమీకరిస్తున్నాడు" అన్నాడు. "ఎవడా జయతేడుజు? అయినా, నాకు ఇప్పట్లో మరణం లేదు. శ్రీహరికీ, ఓ భక్తురాలికీ జన్మించిన బిడ్డ చేతిలోనే నాకు మరణం!" అన్నాడు వృత్రాసురుడు మీసంమెలివేసూ.

"నిజమే వృత్రాసురా, శ్రీహరికీ, లకుమాదేవి అను భక్తురాలికి పుట్టిన బిడ్డడే జయతేజుడు! ఆలస్యం చేయకు, వెంటనే వెళ్లి, జయతేజుని చంపి, నిన్ను నీవు రక్షించుకో! ఇప్పుడు జయతేజుడు సర్పముఖి సరోవరం దగ్గిర విహరిస్తున్నాడు, అతన్ని చంపడానికి ఇదే తగిన సమయం!" అని చెప్పి అక్కణ్ణుంచి చల్లగా జారుకుని, తిన్నగా సర్పముఖి సరోవరం దగ్గర విహరిస్తున్న జయతేజుని కలిసి, "నాయనా జయతేజా! నిన్ను చంపడానికి వృత్రాసురుడనే రాక్షసుడు వస్తున్నాడు, జాగ్రత్త సుమా!" అని అక్కణ్ణుంచి మరల తిన్నగా వైకుంఠం చేరుకున్నాడు.

వృత్రాసురునికీ, జయతేజునికి హోరా హోరీగా కత్తి యుద్ధం సాగుతుంది. జయతేజుని చేతిలో చచ్చిన అనేక మంది రాక్షసుల శవాలు చెల్లాచెదరుగా పడున్నాయి. ఆకాశం నుండి శ్రీహరి కుమారుని యుద్దాన్ని తిలకిస్తున్నాడు.

వృత్రాసురుని దెబ్బకు ప్రతిదెబ్బ తీస్తున్నాడు జయతేజుడు. ఉన్నట్టుండి వృత్రాసురుని చేతిలోని కత్తి ఎగిరి అవతల పడింది. ఆ సమయంలో అనుకోకుండా వృత్రాసురునిలో 'చావు' అనే భయం ఏర్పడింది. పారిపోబోతున్న వృత్రాసురుని వెంటాడి, హతమార్చాడు జయతేజుడు. దేవతలు ఆకాశం నుండి జయతేజునిపై పూలవాన కురిపించారు. శ్రీహరి, లకుమాదేవి, నారదుడు జయతేజుని ముందు ప్రత్యక్షమయ్యారు. శ్రీహరి జయతేజుని దీవించాడు.

అపుడు నారదుడు శ్రీహరితో "స్వామీ! ఈ సంతోష సమయంలో నేను మీ కొక నిజాన్ని వెల్లడించాలనుకుంటున్నాను!" అన్నాడు.

"ఏమిటా నిజం నారదా?" అనడిగాడు శ్రీహరి.

"ఇపుడు మీ చెంతనున్న లకుమాదేవి నిజంగా రత్నపురి రాజు శివదత్తుని భార్య

కాదు. ఆమె రూపంలో వున్న మీ భార్య లక్ష్మీదేవి!" అన్నాడు. మరుక్షణం లకుమాదేవి రూపంలో వున్న లక్ష్మీదేవి నిజరూపం దాల్చింది.

"నారదా, ఏమిటిదంతా? అంతా అయోమయంగా ఉంది" అన్నాడు శ్రీహరి.

"స్వామీ ! వృత్రాసురుని మరణం మీకూ, ఓ భక్తురాలికి కల్గిన సంతానంవల్ల కల్గవలెను గదా! దైవప్రేరణ వల్లనే మీ మనసు మహాభక్తురాలైన లకుమాదేవిపై లగ్నమయింది. లక్ష్మీదేవి ద్వారా సంగతి పూర్తిగా గ్రహించి, నేను లకుమాదేవి దగ్గరి కెళ్లి, "తల్లీ! వృత్రాసురుని మరణం శ్రీహరికీ ఓ భక్తురాలికి కల్గిన సంతానం వలన కలుగుతుందని చెప్పాను. దైవప్రేరణవల్ల శ్రీహరి మర్త్యలోక యాత్ర కొనసాగిస్తూ, నీమీద మనసు పడ్డాడు. నీ భక్తి ఫలాన్ని లక్ష్మీదేవికి దానం చేస్తే, నీ రూపంలో లక్ష్మీదేవి శ్రీహరి ద్వారా బిడ్డను కంటుంది. అతడు వృత్రాసురుని చంపి, లోకానికి మేలు చేస్తాడు!" అని అడిగాను; అంగీకరించింది లకుమాదేవి. లక్ష్మీదేవి లకుమా దేవిగా మారింది. మీ ఇద్దరివల్ల జయతేజుడు జనించి, వృత్రాసురుని చంపాడు!" అని వివరించాడు నారదుడు.

❁ ❁ ❁

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Chitramaina+Chandamama+Kathalu](http://kinige.com/book/Chitramaina+Chandamama+Kathalu)**

* * *